TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 145 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.19.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మేమే నెంబర్1



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 66 శాతం స్థానాల్ని కైవసం చేసుకున్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. 94 శాసనసభ నియోజవర్గాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ అత్యధిక ఫలితాలు సాధించిందని వివరించారు. అశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు, కష్టపడి పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులు, కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు చెప్పారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, ధనసరి అనసూయ సీతక్క, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా గ్రామ పంచాయతీల్లో పార్టీలు సాధించిన వివరాలను సీఎం మీడియాకు విడుదల చేశారు.

రాష్ట్రంలోని 12,702 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ 7,527 మంది, కాంగ్రెస్ రెబల్స్ 808 మంది నెగ్గారనీ, మొత్తంగా తమ పార్టీ 8,335 గ్రామ పంచాయతీల్లో విజయం సాధించి 66 శాతం సీట్లను గెలుచుకుందని విశ్లేషించారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీచేసి 33 శాతం స్థానాలు సాధించాయని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టులు 1 శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేండ్ల తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయనీ, ప్రజలు పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారనీ, ఇది ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని చెప్పారు. అలాగే కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని గుర్తుచేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ 66 శాతం, బీఆర్ఎస్–బీజేపీ కూటమి 33 శాతానికే పరిమితం అవుతాయని జోస్యం చెప్పారు.

రెండేండ్ల పాలనలో పేదలకు అందించిన సన్నబియ్యం, ఉచిత కరెంటు, సన్న వడ్లకు బోనస్, రూ.500కే సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఎస్సీ వర్గీకరణ అమలు, కులగణన వంటి అనేక పథకాలకు ప్రజలు మద్దతు ఇచ్చారని సంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారెంటీగా ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను అందించామన్నారు. పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపించామనీ, హౌదాలను అడ్డుపెట్టుకుని ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదన్నారు. ఈ ఫలితాలు తమపై మరింత బాధ్యతను పెంచాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పేరు, విధానాన్ని మార్చి గ్రామీణ ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా కొందరికి ఇంకా అహంకారం తగ్గలేదనీ, కడుపులో మూసీలో కాలుష్యం కంటే ఎక్కువ విషం పెట్టుకొని మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.

**కేటీఆర్‌కు హరీశ్‌రావు భయం**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ఫెయిల్యూర్ అయ్యారని హరీశ్‌రావు టీం నాయకత్వ మార్పును డిమాండ్ చేస్తూ సోషల్ మీడియాలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నదనీ, కేటీఆర్‌కు కాంగ్రెస్ కంటే కూడా ఇప్పుడు హరీశ్‌రావు భయమే పట్టుకుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరనీ, ఈ విషయాన్ని గజ్వేల్ ప్రజలు గుర్తించి, అక్కడ మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించారని తెలిపారు.

**నీటి లెక్కలపై అసెంబ్లీలో చర్చిద్దాం రండి**

కృష్ణా, గోదావరి నదీజలాలపై చర్చ కోసం ప్రతిపక్షనేత హెూదాలో కేసీఆర్ స్పీకర్‌కు లేఖ రాస్తే, ఆయన కోరుకున్న తేదీల్లోనే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే పదేండ్ల బీఆర్ఎస్, కేసీఆర్ హయాంలోనే తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం జరిగిందని అభిప్రాయపడ్డారు. దీన్ని ఆధారాలతో సహా అసెంబ్లీలో నిరూపిస్తామన్నారు.

**అసెంబ్లీలో చర్చించాకే..**

జెడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలపై 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీలో చర్చించి ముందుకు వెళతామన్నారు. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు.

**కోర్టుకు వెళ్లొచ్చు**

బీఆర్ఎస్ పరిస్థితి సంతలో పిల్లల్ని అమ్ముకునే వారి కంటే దారుణంగా తయారైందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పేదరికంతో పిల్లల్ని అమ్ముకుంటున్నారంటే అర్థం ఉందనీ, కానీ కొందరు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్తుంటే, మీరు మా పిల్లలే కాదని వాళ్లే వాదించుకోవడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే బీఆర్ఎస్ నేతలు కోర్టుకు వెళ్లొచ్చని సూచించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పదే పదే తాము 37 మంది సభ్యులం ఉన్నామనీ, ఆ ప్రకారమే సమయం ఇవ్వాలని అసెంబ్లీలో స్పీకర్‌ను కోరిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే ప్రతి అసెంబ్లీ సమావేశంలోనూ స్పీకర్ ఏ పార్టీకి ఎందరు ఎమ్మెల్యేలు ఉన్నారో స్పష్టంగా బులెటిన్ విడుదల చేస్తారనీ, అప్పుడు రాని అభ్యంతరాలు ఇప్పుడెలా వచ్చాయని ప్రశ్నించారు.

అలాగే బీఆర్ఎస్ పార్టీ నిర్వహణ కోసం ఫిరాయింపు ఎమ్మెల్యేలుగా ఆరోపించబడుతున్న వారి జీతాల్లోంచి ప్రతినెలా రూ.5వేలు కట్ చేసుకుంటున్నారనీ చెప్పారు. రాజకీయంగా ఇంత నికృష్ట పరిస్థితి ఎవరికన్నా వస్తుందా? అని ఎద్దేవా చేశారు.

## వీబీజీ రామ్‌జీ బిల్లుపై ఆగ్రహం




న్యూఢిల్లీ .అమృత్ తెలంగాణ: గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో ' వీబీ జీ రామ్ జీ ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ బిల్లును విస్తృత పరిశీలన కోసం జేపీసీ, లేదా స్టాండింగ్ కమిటీకి పంపాలనే ప్రతిపక్షాల అభ్యర్థనలు, సూచనలను పట్టించుకోకుండా బిల్లును ఏకపక్షంగా ఆమోదించేందుకు కేంద్రం యత్నించడంతో తీవ్ర ఆందోళనకు దిగాయి. బిల్లు కాపీలను చించి వేసి తమ నిరసనను తెలిపాయి. లోక్‌సభలో బుధవారం అర్థరాత్రి వరకు ఈ బిల్లుపై చర్చ జరిగింది. చివరికి సమయం మించిపోవడంతో సభను వాయిదా వేశారు. దీంతో బిల్లుపై జరిగిన చర్చకు గురువారం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం ఇచ్చారు. ఆయన బిల్లును సమర్థిస్తూ మాట్లాడారు. అనంతరం బిల్లును సభ ముందు ఆమోదానికి పెట్టారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా బిల్లు ఆమోదం కోసం ప్రకటన చేశారు. దీంతో ప్రతిపక్షం ఒక్కసారిగా ఆందోళనకు దిగింది.


ఈ బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లారు. మోడీ సర్కార్ ఏకపక్ష చర్యలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాల హెూరెత్తించారు. ఇదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించిపైకి విసిరారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా శుక్రవారానికి వాయిదా వేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీ అమ్రారామ్, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, టీఎంసీ ఎంపీ సౌగత్ రాయ్ తదితరులు బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ఉపాధి చట్టానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడమంటే, జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని విమర్శించారు.

**పార్లమెంట్‌లో ప్రతిపక్షాల నిరసన ప్రదర్శన**

పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోనే ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిల్లును ఉపసంహరించు కోవాలని నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఎంజీఎన్ఆర్ఈజీఏ అనే భారీ బ్యానర్‌తో ప్లకార్డులు పట్టుకుని పార్లమెంట్‌లోని ప్రేరేపణ స్థల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి మకర్ ద్వారం వరకు ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ నినాదాలతో ప్రదర్శన నిర్వహించాయి. అనంతరం ప్రతిపక్ష నేతలు కేంద్ర ప్రభుత్వ చర్యను పార్లమెంట్‌లోనూ, దేశంలో గ్రామ గ్రామాన తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీని అవమానించడమే కాకుండా, దేశంలోని గ్రామాల్లో సామాజిక, ఆర్థిక పరివర్తన తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన పని హక్కును కూడా అణచివేస్తోందని విమర్శించారు.

ఈ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోందని, ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంతో ప్రజాస్వామ్య విలువలను, జాతిపిత భావాజాలాన్ని హత్య చేసేందుకు యత్నిస్తోందని అన్నారు. "బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎలా పూర్తి కాబోతుందో అర్థమవుతుంది. ఈ బిల్లు వల్ల రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది' అని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత సోనియా గాంధీ, ఎంపీ కేసీ వేణుగోపాల్, డీఎంకే ఎంపీలు కనిమొళి, టీఆర్ బాలు, ఎ.రాజా, సీపీఐ(ఎం) ఎంపీలు అమ్రారామ్, కె.రాధా కృష్ణన్, జాన్ బ్రిట్టాస్, వి.శివదాసన్, ఎఎ రహీమ్, శివసేన ఎంపీ అరవింత్ సావంత్, ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, ఐయూఎంఎల్ ఎంపీ ఈటీ మహమ్మద్ బషీర్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్‌కె ప్రేమచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ102 ఎకరాల భూమి అటవీ శాఖదే



న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లాలోని గుర్రంగూడ ఫారెస్ట్ బ్లాక్‌లో ఉన్న దాదాపు రూ.15 వేల కోట్ల విలువ చేసే 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీ శాఖదే అని సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఆ భూమి ప్రయివేటు ఆస్తి (అరాజీ– మక్తా) కాదని, అది పూర్తిగా ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పింది. ఈ భూమి వ్యవహారంలో సాలార్‌జంగ్ వారసులు చేస్తున్న వాదననూ తోసిపుచ్చింది. అలాగే గతంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్, జిల్లా కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులను కొట్టివేసింది. ఈ మేరకు గురువారం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మొత్తం 47 పేజీల తీర్పును వెలువరించింది. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలోని సర్వే నం. 201/1లో ఉన్న 102 ఎకరాల భూమిపై మీర్ జాఫర్ అలీ ఖాన్ (సాలార్‌జంగ్–3 వారసులు) తదితరులు ఈ భూములు తమవే అని క్లెయిమ్ చేసుకుంటూ వస్తున్నారు. దీనిపై తెలంగాణ సర్కార్ ఏప్రిల్ 20, 2023లో సుప్రీంకోర్టులో సివిల్ అప్పీల్‌కు వెళ్లింది. కాగా గత రెండున్నర ఏండ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా%ాా% 1832 నాటి కొనుగోలు పత్రాల ఆధారంగా ఇది తమ స్వార్జిత ఆస్తి అని, జాగిర్ల రద్దు చట్టం దీనికి వర్తించదని ప్రతివాదులు కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు. అయితే 2014లో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ వీరి వాదనతో ఏకీభవిస్తూ, ఈ భూమిని అటవీ నోటిఫికేషన్ నుంచి మినహాయించాలని ఆదేశించారు. దీనిని జిల్లా కోర్టు, హైకోర్టు కూడా సమర్థించాయి. కాగా అన్ని వైపుల వాదనలు విన్న ధర్మాసనం జాగీర్ల రద్దుతోనే ఆ భూములన్నీ సర్కారు పరమయ్యాయని తీర్పును వెలువరించింది.

**ఆ పత్రాలు నమ్మేలా లేవు**

1949లో జాగిర్ల రద్దు రెగ్యులేషన్ వచ్చినప్పుడే సదరు భూములు ప్రభుత్వంలో అంతర్భాగం అయ్యాయని సుప్రీం స్పష్టం చేసింది. 1953లోనే రెవెన్యూ బోర్డు ఈ భూమిని అటవీ శాఖకు బదలాయించిందని గుర్తు చేసింది. అప్పటి నుంచి అది అటవీశాఖ ఆధీనంలోనే ఉందని తేల్చి చెప్పింది. కాగా% సాలార్‌జంగ్ వారసులు చూపించిన 1954 నాటి జాగిర్ అడ్మినిస్ట్రేటర్ లేఖలు, ఇతర పత్రాలు నమ్మదగినవిగా లేవని ధర్మాసనం తన తీర్పులో అభిప్రాయపడింది. జిరాక్సు పత్రాలను ఆధారంగా చేసుకుని, వాస్తవ రికార్డులను సరిగా పరిశీలించకుండానే కింది కోర్టులు తీర్పులు ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే, ఇదే భూమిపై హక్కులు కోరుతూ ఆగా సయ్యద్ నయీమతుల్లా షుస్త్రీ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను (సివిల్ అప్పీల్ నం. 9997/2025) కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ భూమి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌దేనని తేల్చినందున, ఇతరుల వాదనలకు ఆస్కారం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.సుదీర్ఘకాలంగా ఆ భూమిపై వివాదాలు కొనసాగడం, అధికారుల అలసత్వంపై బెంచ్ అసహనం వ్యక్తం చేసింది.

ఈ కేసులో సమయానికి తగినట్టుగా అభ్యంతరాలను తమ వాదనలో తెలపడంలో ఫారెస్ట్ ఆఫీసర్లు నిర్లక్ష్యం వహించారని అభిప్రాయ పడింది. అలాగే, టైటిల్ (యాజమాన్య హక్కుల) వివాదాలను తేల్చే అధికారం సివిల్ కోర్టులకు మాత్రమే ఉంటుందని గుర్తు చేసింది. సమ్మరీ ఎంక్వైరీ చేసే ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌కు ఆ అధికారం లేదని తేల్చి చెప్పింది. ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ తన పరిధిని అతిక్రమించి ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు నగరాల్లో పచ్చదనం రోజురోజుకూ తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ 102 ఎకరాల భూమిని 'రిజర్వ్ ఫారెస్ట్'గా ప్రకటిస్తూ, తెలంగాణ ఫారెస్ట్ చట్టంలోని సెక్షన్ 15 కింద పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్ ప్రక్రియను రెండు నెలల్లోగా పూర్తి చేయాలని సీఎస్‌ను ఆదేశించింది.

## ఫలితాలతో సీఎం రేవంత్ ఫ్రస్టేషన్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పంచాయతీ ఎన్నికల ఫలితాలను చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్‌కు చేరిందని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. త్వరలోనే పతనం తప్పదనే సంగతి అర్థమై ఆయన ఆగమాగం అవుతున్నడని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే ఆయన కుర్చీ ఊడుతుందనీ, దోపిడీ ఆగిపోతుందనే భయంతో రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తెలిపారు. తనకు, కేటీఆర్‌కు మధ్య బేధం సృష్టించాలన్న కుట్ర పనున్నతున్నారని పేర్కొన్నారు. తద్వారా బీఆర్ఎస్‌ను బలహీన పర్చాలని చేస్తున్నారని వివరించారు. ఆయన చిల్లర రాజకీయాలకు ఎవరు పడిపోరనీ, కుట్రలు, కుత్సితాలు ఫలించబోవని తెలిపారు. రేవంత్‌రెడ్డి రాసి పెట్టుకో ఎప్పటికైనా హరీశ్‌రావు గుండెల్లో ఉండేది కేసీఆరే, హరీశ్‌రావు చేతిలో ఉండేది గులాబీ జెండానే అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దాష్టీకాలు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా తాను, కేటీఆర్ మరింత సమన్వయంగా, సమర్థవంతంగా రెట్టించిన ఉత్సాహంతో పోరాడతామని వివరించారు. కాంగ్రెస్ అవినీతిని ఎండగడతామనీ, అసమర్థతను నిలదీస్తామని తెలిపారు. ఉద్యమ కాలం నుంచి నేటి దాకా తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌ను గద్దె దించుతామని పేర్కొన్నారు. తన లక్ష్యమైనా, కేటీఆర్ లక్ష్యమైనా, లక్షలాది మంది గులాబీ సైనికుల లక్ష్యమైనా ఇదేనని తెలిపారు. బీఆర్ఎస్ విజయపథంలో పురోగమించడం ఖాయమని పేర్కొన్నారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. మిగిలిన కొద్ది కాలమైనా సరిగ్గా వినియోగించుకోవాలని రేవంత్‌రెడ్డికి సూచించారు.

కమీషన్లు, రియల్ ఎస్టేట్ దందాలే కాదనీ, ప్రజలకు అక్కరకు వచ్చే మంచి పనులు చేయాలని కోరారు. లేకుంటే ఉద్యమ ద్రోహిగానే కాకుండా, చేవలేని, చాతగాని ముఖ్యమంత్రిగా కూడా చరిత్రలో నిలిచిపోతవని తెలిపారు.

# జిల్లాలో తీవ్ర చలి వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో పాఠశాల సమయాల్లో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ఇండియన్ మెటీరియాలజికల్ డిపార్ట్మెంట్ నివేదిక మేరకు జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పాఠశాల సమయాలను సవరించి, ఉదయం 9.40 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కొనసాగేలా నిర్ణయించారు. ఈ మార్పులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హై స్కూళ్లకు వర్తిస్తాయని పేర్కొన్నారు. అన్ని మండల విద్యా అధికారులకు, ప్రభుత్వ, ఎల్బీ, కేఏజీబీవీ, మోడల్ హై స్కూళ్లు, అలాగే ప్రైవేటు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్గదర్శకాలను పాటించకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని, పాఠశాల సమయాల మార్పుల అమలును విద్యాశాఖ పర్యవేక్షించనుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమం పై ఈనెల 20 న శిబిరం.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఈనెల 20 వ తేదీన (శనివారం) కలెక్టరేట్లో 'మీ డబ్బు మీ హక్కు' అనే అంశంపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు బ్యాంకుల్లో సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని డబ్బుకు సంబంధించి అవకాశం కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకులలో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు క్లెయిమ్ చేసుకునేందుకు ఈ శిబిరం అవకాశం కల్పిస్తుందని అన్నారు. ద్వారా 10 సంవత్సరాలకు పైబడి బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకుని నిల్వ వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్ సైట్ లో పొందవచ్చునని పేర్కొన్నారు. నిజమైన హక్కుదారులకు బ్యాంకుల్లోనే డబ్బులు పొందేందుకు ఈ శిబిరం ఆకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా పూర్తయ్యాయని కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా ప్రశంసించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా పూర్తయ్యాయని, ఎన్నికల ప్రక్రియలో కీలకమైన పోలింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, %బాూ, ఖాూ% బృందాలకు సమగ్రమైన శిక్షణనందించిన మాస్టర్ ట్రైనర్ల సేవలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా ప్రశంసించారు. మూడు విడతలలో నిర్వహించిన ఎన్నికలు ఎటువంటి అవాంతరాలు లేకుండా పూర్తి కావడానికి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు గురువారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమై నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా సాగడానికి శిక్షణ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మాస్టర్ ట్రైనర్లు లక్ష్మణ్, రమాకాంత్, రాజశేఖర్, ఆశన్న, ట్రైనింగ్ కోఆర్డినేటర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి అయినందున గురువారం క్యాంపు కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, వ్యయ పరిశీలకులు విజయ లను శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్.

# 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం....... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ తెలిపారు.

నిర్మల్ జిల్లా డిసెంబర్ 18 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ లో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ( జిజిఖనా) ఆసుపత్రిలో ఈనెల 20వ తేదీ (శనివారం) చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య చికిత్సల శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. గుండె వ్యాధి కి సంబంధించిన లక్షణాలున్న పిల్లలు, ముఖ్యంగా ఎదుగుదలలో లోపం, బరువు పెరుగుదల లోపం, ఆహారం తీసుకునేటప్పుడు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడిచిన, మెట్ల ఎక్కిన, ఆయాసం ,అలసట,గుండె నొప్పి, పెదవులు, నాలుక మరియు గోరు నీలం రంగులో మారడం గుండె దడ ,గుండె వేగం పెరగడం, లేదా తగ్గడం గతంలో గుండె జబ్బులు ఉన్నట్లయితే 0 నుంచి 18 సంవత్సరాల వయసున్న పిల్లలందరినీ పరీక్షించడం జరుగుతుందనీ కావున పై లక్షణాలున్న పిల్లలని వైద్య శిబిరానికి తీసుకురావాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించబడుతుందని చెప్పారు. గుండె సమస్యలు ఉన్న పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.


# నూతన సర్పంచులను సన్మానించిన ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్...



తానుర్ మండల సర్పంచ్ను సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్



పార్టీ కే సర్పంచును సన్మానిస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్



చత సర్పంచ్ను సన్మానిస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్




చించాల సర్పంచును వార్డు మెంబర్లను సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్



సిరాల సర్పంచును సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్



ఓలా సర్పంచ్ ను సన్మానిస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్



గాడ్చుందా సర్పంచ్ శ్యామును సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్



బొంద్రడ్ సర్పంచ్ ను సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్



వట్టోలి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ను ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి సూర్యం రెడ్డి రూవి మాజీ సర్పంచ్ గౌతం

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్18 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలోని పలు మండలాల నూతన సర్పంచులకు సన్మానాలు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా నూతనంగా ఎన్నికైనలి పార్టి %ఎ% సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణ మరియు గ్రామస్తులు కలిసి లి ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహనరావు పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే ప్రణాళికలపై సానుకూలంగా చర్చించడం జరిగింది.

# ఈ నెలాఖరులోగా ఆయిల్ ఫామ్ మొక్కల సాగు యొక్క జిల్లా లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ నెలాఖరులోగా ఆయిల్ ఫామ్ మొక్కల సాగు యొక్క జిల్లా లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ సాగు, యూరియా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్, ఇతర అంశాలపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ మొక్కల సాగు జిల్లా లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లక్ష్యం 2500 ఎకరాల విస్తీర్ణం కాగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 386 ఎకరాలు మాత్రమే ఆయిల్ ఫామ్ సాగు చేయడం జరిగిందన్నారు. మండలాల అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించి ఆయిల్ ఫామ్ మొక్కల నాన్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, నాన్ సబ్సిడీ డిడి లు ఈ నెలాఖరు లోగా సమర్పించాలని ఆదేశించారు. కంపెనీల నుండి రైతులకు మద్దతు అందించాలని, క్షేత్ర స్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంతకుముందు జిల్లాలో ఆయిల్ పామ్ విస్తీర్ణం విస్తరణ తక్కువగా ఉండటానికి వర్షాధార పరిస్థితులు, నీటి కొరత, అడవి జంతువుల వల్ల కలిగే నష్టం, వంటి వివిధ కారణాలను అధికారులు, కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు.



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షిస్తూ, రైతులకు యూరియా ఇబ్బందులు తగ్గించడానికి ప్రభుత్వం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ తీసుకురావడం జరుగుతుందని, ఈ నెల 20 వ తేదీ నుండి యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. షాప్ ల వద్ద వాలంటీర్లు, మండల వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు యాప్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. డీలర్ వివరాలు తో స్టాక్ వివరాలు యాప్ లో కనిపిస్తాయని, రైతులు ఇంటివద్ద నుండే యూరియా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్ %ూూ% తో లాగిన్ అవుతుందని, పట్టా పాస్ బుక్, పంట, సంబంధిత వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, బుకింగ్ అనంతరం 24 గంటల్లో రైతు సరుకును తీసుకువెళ్లావలసి ఉంటుందన్నారు. సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు తెలియజేసి నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా ఉద్యానవన అధికారి నర్సయ్య, జిల్లా సహకార అధికారి మోహన్, వ్యవసాయ, ఉద్యానవన విస్తరణ అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కుభీర్ మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల వీరే

కుభీర్ : కుభీర్ మండలంలోని 42 గ్రామ పంచాయతీ లు ఉండగా ఇందులో 3గ్రామ పంచాయతీ లు జంగావ్ నవనీత, పల్సి తండా ఆడే అర్జున్, బ్రమేశ్వర్ రాథోడ్ రేఖ ఏకగ్రీవమైంది. కాగా మిగితా 39గ్రామ పంచాయతీ లో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు బుధువారం జరగాయి.ఐతే మండలంలో మొత్తం 39గ్రామ పంచాయతిలో గెలుపొందిన సర్పంచులు వీరే కుభీర్ సర్పంచు గా కందురు సాయినాథ్ ఫార్డి (బి ) సర్పంచుగా మడి ప్రవీణ్ ఫార్డి కె సర్పంచ్ గా గంగామణి సత్యనారాయణ విరేగాం సర్పంచ్ గా రాథోడ్ సురేష్ మార్లగొండ సర్పంచ్ దేవుక బాయి, రంగ శివిని సర్పంచ్ గా మెట్టు లక్ష్మి శివిని తండా సర్పంచ్ గా రాథోడ్ దేవుక బాయి, చాత సర్పంచ్ గా జాజుల దేవేందర్ రామనాయక్ సర్పంచ్ వందన బాయి అంతర్ని సర్పంచ్ గా జాదవు వందన బెల్గం సర్పంచ్ గా గోవర్ధన్ బెల్గం తండా గోకుల్ చోండి సూర్య బాన్ క్రాంతి దావజీ నాయక్ సర్పంచ్ గా ప్రమీల దొడర్నా సర్పంచ్ గా సావిత్రి బాయి దార్ కుభీర్ సర్పంచ్




గా టి మారుతీ పాఖిర్ నాయక్ సర్పంచ్ గా చవాన్ క్రాంతి

# రాజకీయ నాయకులకు ఎస్పీ మాస్ వార్నింగ్

రాజన్న సిరిసిల్ల ఇరు పార్టీలకు 10 నిమిషాలు సమయం ఇస్తున్నా.. ఇక్కడ ఎవరూ కనిపించవద్దని ఇరు పార్టీల నేతలను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే హెచ్చరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై ఈడి దాఖలు చేసిన చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకోవడానికి ఢిల్లీ కోర్టు నిరాకరించిన నేపథ్యంలో బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేయాలని గురువారం సిరిసిల్లలోని జిల్లా బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నా చేస్తుండగా బిజెపి నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికి గంటపాటు ఇరు పార్టీల నేతల మధ్య వాగ్వాదం జరిగింది. డిఎస్పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో పోలీసులు ఇరు పార్టీల నేతలను దూరంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ మహేష్ బిగితే వెంటనే రంగంలోకి దిగారు. ఇరు పార్టీలను పిలిచి సమస్య తీవ్రతరం దాల్చుతుందని, పది నిమిషాల్లో ఇరు పార్టీల నేతలు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. వెంటనే నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోగా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# వంద రాజేశ్వర్ రెడ్డిని కలిసిన అల్లిపూర్ సర్పంచ్

చిన్నకోడూరు రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే హరీష్ రావు ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే అంత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి సమయంలో హరీష్ రావు నియోజకవర్గానికి చెందిన చిన్న కోడూరు మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన కుంభాల మణెమ్మ శేఖర్లు కలవడం మండలంలో హాట్ టాపిగా మారింది. బుధవారం మన్నెమ్మ తో పాటు వార్డు సభ్యులను తీసుకొని వంగ రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. వంగ రాజేశ్వర్ రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేశారు.

# నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు.

**ఎన్నికల నిబంధనలుల్లంగించిన రెండు మండలాలలోని వారిపై 11 కేసులను నమోదు.**
**అనుమతులు లేనిదే విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దు**
**అధికారుల నిర్దేశించిన రోజు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలి.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, విజయోత్సవ ర్యాలీలను సంబంధిత అధికారుల అనుమతులు తీసుకున్న తర్వాతనే, నిర్దేశించిన రోజు మాత్రమే నిర్వహించాలని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గత రెండు రోజులలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బోథ్ మరియు బజార్హత్నూర్ మండలాలలో 11 కేసులను నమోదు అయినట్లు వాటి వివరాలు తెలియజేశారు. నిబంధనల అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉందని అనుమతులు లేనిదే ర్యాలీలు, సభలు సమావేశాలు ఊరేగింపులు లాంటివి నిర్వహించరాదని తెలిపారు.

బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు

1ధన్నూర్ బి గ్రామం నందు ఎన్నికలలో ఓటర్లను ప్రలోభం చేయడానికి 40 బాటిల్ల మద్యం తరలిస్తుండగా సమ ప్రవీణ్ రెడ్డి సామ సాయికిరణ్ రెడ్డి లపై కేసు నమోదు చేయడం జరిగింది.

2 ఎన్నికలలో విజయం సాధించేందుకు కురుమే అన్నపూర్ణ అనే అభ్యర్థికి అనుకూలంగా రూ 500 నగదు, నమూనా బ్యాలెట్ పత్రాన్ని అందజేసిన గొర్ల గంగయ్య, గొర్ల లక్ష్మణ్ లపై కేసు నమోదు చేయడం జరిగింది.

3 కౌట బి గ్రామం నందు ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉండగా రోడ్డు పక్కన మద్యం సేవిస్తూ ప్రజా జీవన విధానానికి ఇబ్బందులు కలిగించిన బిడ్డల రమణయ్య, ఓరుగంటి రాజు, దీకొండ ముఖేష్ లపై కేసు నమోదు అయింది.

4బోథ్ గ్రామం నందు ఎన్నికలను ప్రలోభం చేసేలా ప్రవర్తించిన ఎండి జుబేర్ అనే వ్యక్తి వద్ద 1 ఫుల్ బాటిల్ మద్యం మరియు 6,730/- నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

5 నిగిని గ్రామం నందు గెలిచిన సర్పంచ్ అభ్యర్థికి అనుకూలంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ టపాకాయలు పేల్చినందుకుగాను నితిన్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగింది.

6 సోనాల మండలం గుట్ట పక్క తండ గ్రామానికి చెందిన పలువురు యువకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ 30 పోలీస్ ఆక్ట్ ఉల్లంఘన చేసినందుకుగాను సుభాష్ మరియు మరికొందరిపై కేసు నమోదు చేయడం జరిగింది.

7 కౌటబి గ్రామం నందు నిందితుడు కొండల జైపాల్ అనే వ్యక్తి మద్యం సేవించి ఓటును వినియోగించుకొని, బ్యాలెట్ పేపర్ను చించడం తో, ఆ చించిన బ్యాలెట్ పేపర్ ను తిరిగి బ్యాలెట్ బాక్స్ లో వేయించి, ప్రొసీడింగ్ అధికారి ఫిర్యాదు మేరకు అధికారి విధులకు ఆటంకపరిచిన కారణంతో కేసు నమోదు చేయడం జరిగింది.



అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

8 కోట కె గ్రామం నందు ఎన్నికలు పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లతో తిరిగి వెళుతున్న మొబైల్ పార్టీని అడ్డుకొని విధులకు ఆటంకపరచిన అదే గ్రామానికి చెందిన కే రాజేశ్వర్, ఎం రాజేశ్వర్, ఉత్తం, వెంకటి, పంచ పూల అనే ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగింది.

9 సోనాల మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు గాను గెలిచిన అభ్యర్థి అనుచరులపై 144 సెక్షన్ ఉల్లంఘన, 30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘన కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు నాలుగు కేసులు

1 చందు నాయక్ తండ గ్రామంలో మూడవ విడత ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల విధులలో ఉన్నటువంటి అధికారిని విధులలో ఆటంకపరచిన నిందితుడు రబ్డే సురేష్ %o/శీ% కుశాల్ సింగ్ అనే వ్యక్తిపై 132 ప్రకారం బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

2 చందు నాయక్ తండా నందు పోలింగ్ కేంద్రం 100 మీటర్లు 200 మీటర్ల పరిధిలో చట్ట విరుద్ధంగా గుమిగుడి ఉండి శాంతిభద్రతల సమస్యలకు దారి తీసే విధంగా గొడవలకు దారి తీసే విధంగా ప్రవర్తించిన కవీందర్, రవీందర్, రాజేందర్, ప్రకాష్, కైలాష్ సుభాష్ చౌహన్ రవి అనే వారిపై బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.

# ఆడే గజేందర్ మర్యాదపూర్వకంగా కలిసిన గుడిహత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఆడే షీ







అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఆడే గజేందర్ మర్యాదపూర్వకంగా కలిసిన గుడిహత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఆడే షీనేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గుడిహత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్గా భారీ మెజారిటీతో విజయం సాధించిన శ్రీమతి ఆడే షీలా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ ఆడే షీలా గారిని శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించిన గుడిహత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు గుడిహత్నూర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆడే గజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు అంకత్ రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగనాథ్అప్ప, మాధవ్ ససానే, సునీల్, వసీంఖాన్, మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ధ్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత..




ఊరుకొండ : అమృత్ తెలంగాణ: ఊరుకొండ మండలంలో అర్థాంతరంగా మృతి చెందిన భాదిత కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేసి చేయూతను అందిస్తున్న జననేత.. ధ్యాప నిఖిల్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన కటికం ఆంజనేయులు(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, పరమేష్, ఆంజనేయులు, వసీం, అంజి, నిరంజన్, సాయికృష్ణ, సంతోష్, హరీష్ తదితరులు ఉన్నారు.

# అంజన్న ఆలయ టెండర్లు 51. 32 లక్షలు



ఊరుకొండ :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ టెండర్లు కొనసాగించారు. ఈ సందర్భంగా దేవాలయవో సత్యచంద్రారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, దేవాలయ సిబ్బంది తిరుపతయ్య, జలంధర్ రెడ్డి, వరలక్ష్మి, మారుతీ, శ్రీశైలం ల ఆధ్వర్యంలో దేవాలయ టెండర్లకు వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో కొబ్బరికాయలు విక్రయించేందుకు శేరి వెంకటయ్య 15లక్షల 5వేలు వేలంపాట పాడి సొంతం చేసుకున్నారు. లడ్డు పులిహోర ప్రసాదం విక్రయించేందుకు శేరి వెంకటయ్య 18 లక్షల 81వేలు వేలం పాట పాడి దక్కించుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో పూజ సామాగ్రి విక్రయించేందుకు వేలం పాటలు 12 లక్షల 11 వేలు వేలం పాట పాడు కొండ యాదగిరి సొంతం చేసుకున్నారు.తలనీలాలు వేలంపాటలో సాయికిరణ్ 2లక్షల 40వేలు వేలం పాట పాడి దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు వేలం పాటలో బాణావత్ సురేష్ 3లక్షల 5వేల 116 వేలం పాట పాడి సొంతం చేసుకున్నాడు. అంజన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని 2026 జనవరి 1 నుండి 2026 డిసెంబర్ 31 వరకు టెండర్ వేలంపాటలో సొంతం చేసుకున్న టెండర్ దారులు విక్రయాలు కొనసాగించాలని సూచించారు.


# నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



తానూర్ మండల నూతన సర్పంచును వార్డు మెంబర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



బైంసా మండలంలోని సిరాల సర్పంచ్ ను వార్డు మెంబర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే



తానూర్



కుబేర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే




ఓలా సర్పంచ్ను వార్డు సభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే



సోనారి సర్పంచును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే




కుబీర్ మండలంలోని పాంగ్ర సర్పంచ్ ను వార్డు సభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే



అష్ట నూతన సర్పంచ్ గా గణ విజయం సాధించిన రావుల లావణ్య శ్రీనివాసును సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్



అష్ట నూతన సర్పంచ్ గా గణ విజయం సాధించిన రావుల లావణ్య శ్రీనివాసును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు రావు పటేల్,



కుబీర్ మండల కాంగ్రెస్ నూతన సర్పంచ్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 18 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లోనీ ముధోల్ బైంసా కుంటాల, తానూర్, కుబీర్, లోకేశ్వరం మండలలోని అన్ని గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులలు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికైన సర్పంచ్లు వార్డు మెంబర్ లు గ్రామ పంచాయతీల అభివృద్ధి కి నిరంతరం కృషి చేయాలనీ అన్నారు, వారికీ శుభాకాంక్షలు తెలియచేసారు

# నూతన సర్పంచులు నిస్వార్ధంగా పనిచేయాలి



ఊరుకొండ :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం నిస్వార్ధంగా పనిచేయాలని.. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అంకితభావంతో పని చేయాలని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట నూతన సర్పంచ్ గా గెలుపొందిన ఎండి.రషీద్, డిప్యూటీ సర్పంచ్ రేపని శ్రీనివాసులును జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గుప్తా, జంగారెడ్డి, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, నాగోజి, అజార్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ .. బీజేపీ కార్యాలయం ముట్టడి




ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మావల పోలీస్ స్టేషన్లో డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి గంద్రత్ సుజాత



మావల పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళు గా అక్రమ కేసులతో సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను వేధించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం ను కోర్టులు తప్పు పట్టడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకం గా ఆదిలాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ ఎంపీ సోయం బాపురావు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, మావల మండల అధ్యక్షులు, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు మల్యాల కరుణాకర్, టౌన్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, వాసిం రంజాని, అదేళ్ళు, వాసిం, అసిఫ్, మోసిన్, దోసలి సంతోష్, అలీం , రొడ్డ ప్రదీప్, ఫహీమ్, గంగన్న, ఆరే గంగన్న,రవి, రహీం, రహీం ఖాన్, సమీ ఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయ ముట్టడికి ప్రయత్నించిన నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు మావల పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రం లో ని బీజేపీ ప్రభుత్వం గాంధీ కుటుంబ గౌరవం తగ్గించడం కోసం గాంధీ కుటుంబం పై నేషనల్ హెరాల్డ్ పేరు తో అక్రమ కేసులు పెట్టి గత పది సంవత్సరాలు గా వేదించె ప్రయత్నం చేస్తోందన్నారు. మోడీ ప్రభుత్వం పరిపాలించడం చేత కాక ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక ఇడి సిబిఐ వంటి సంస్థల ని ఉపయోగించి ప్రతిపక్షాలని అణచి వేయాలని చూస్తోందని చెప్పారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ మెస్రం పునాజీ మరియు గ్రామ పటేల్ రాజు పటేల్

## స్థానిక కాంగ్రెస్ నాయకులపై నమ్మకం లేక బీఆర్ఎస్ లో చేరిక కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తలమడుగు మండలంలోని అర్లి సకినాపూర్ మాజీ సర్పంచ్ మెస్రం పునాజీ మరియు గ్రామ పటేల్ రాజు పటేల్ తో పాటు 106 మంది యువకులు స్వచ్ఛందంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పునాజీ మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై నమ్మకం లేక, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గపై విశ్వాసంతోపార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ..

మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ మీ నమ్మకాన్ని మమ్ము చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు

# ఉత్కంఠకు తెర.. యువకుడికి పట్టం కట్టిన గ్రామస్తులు

కుభీర్ : అమృత్ తెలంగాణమండలంలో జరిగిన మూడో విడత ఎన్నికలు బుధువారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 42గ్రామ పంచాయతీ లు ఉండగా ముడు గ్రామ పంచాయతీ లు ఎకగ్రీవమయ్యాయి. 39గ్రామ పంచాయతీ లో ఎన్నికలు జరిగాయి. మండలంలోని పార్డి (బి) గ్రామ పంచాయతీ ఎన్నికలు హోరా హోరిగా జరగాయి. సాయంత్రం వెలువడిన ఫలితాలు విన్నుతంగా రావడం జరిగింది. నూతనంగా ఎన్నికైన మడి ప్రవీణ్ 22 యువకుడు మొదటి సరిలోనే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి సమీప పత్యర్థి టి. రాజేశ్వర్ పై 307ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నామీద నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా గెల్పించిన గ్రామ ప్రజలకు రుణపడి



ఉంటానని అన్నారు. అదే విదంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను పరిశీలించి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్లు అందేలా చూస్తానని అన్నారు.

# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉ ండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు.

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా

టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది. తన ఇన్ స్టాగ్రామ్ ఫోటోలలో ప్రయోగాలతో పాటు కాలానుగుణ వస్త్రధారణలతో తన ఆసక్తిని తరచుగా ప్రదర్శిస్తుంది. తళతళా




మెరిసే దుస్తులతో ప్రతిసారీ డ్రీమ్ గాళ్ ని తలపిస్తుంది. మెరిసే గౌనులో ఈషా మరోసారి కళ్ళు తిప్పుకోనివ్వని ట్రీటిచ్చింది. ఈసారి జెన్నీ ప్యాక్ మన్ రాక్ ల నుండి ప్లాటినం గ్రే గౌనును ఎంచుకుంది. ఆమె ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రెప్డ్ స్లీవ్ తో ఆకట్టుకుంది. స్ట్రెయిట్ హెయిర్ నిగనిగల అందాలతో మెరిపించింది ఇషా. ఇషా గుప్తా టాలీవుడ్ కి సుపరిచితం. కానీ ఇక్కడ నటించేందుకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వలేదు. రామ్ చరణ్ వినయ విధేయ రామాలో హాట్ ఐటమ్ నంబర్ తో కట్టి పడేసినా ఆ తర్వాత కనిపించలేదు. 'జన్నత్' సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత అక్కడ బాగానే అవకాశాలు వస్తున్నాయి. కాలేజ్ డేస్ నుంచి సినిమాలంటే ఆసక్తి. దీంతో ఈషా మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎన్నో అందాల పోటీల్లో పాల్గొంది. ఫెమినా మిస్ ఇండియా పోటీల్లోనూ నెగ్గింది. చివరిగా బాలీవుడ్ లో నటిగా స్థిరపడింది. ప్రస్తుతం ప్రపంచ సుందరి పోటీలకు ఎంపికయ్యే మోడల్స్ కి ఇషా జీ శిక్షణను అందిస్తున్నారు. ఫెమీనా మిస్ ఇండియా జడ్జిగానూ ఇషా కు చాలా అనుభవం ఉంది. ఇటీవల బాబీ డియోల్ తో కలిసి 'ఆశ్రమ్ సీజన్ 2'లో ఈషా చివరిగా కనిపించింది. పలు భారీ చిత్రాలకు ఇషా గుప్తా సంతకాలు చేసింది. వాటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మల్లె చెండు ఒళ్లంతా చుట్టుకుని కలకలం రేపిన నటి

అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. కొత్తొక వింత పాతొక రోత! పాత సంవత్సరానికి భాయ్ చెప్పి కొత్త సంవత్సరానికి వెల్ కం చెప్పింది కన్నడ నటి రాగిణి ద్వివేది. ఉగాది ఫర్వదినాన్ని పురస్కరించుకుని ఇదిగో ఇలా కొత్తగా కొంగొత్తగా తనని తాను పరిచయం చేసుకుంది. గతాన్ని తలుచుకుని సమయాన్ని వృధా చేసేందుకు రాగిణి సిద్ధంగా లేదు. భవిష్యత్ గురించి మాత్రమే ఆలోచిస్తోంది. అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఇదిగో ఇలా మల్లె చెండును ఒంటికి చుట్టుకుని, జెరీ అంచు బంగారు వర్ణం సిల్కు చీరలో దేవతా సుందరిలా మెరిసిపోతోంది. అలా పానుపుపై జేరబడి, మల్లెలను ముంజేతికి కట్టుకుని సువాసన పీలుస్తూ, అసలు రాగిణి ఇచ్చిన ఫోజ్‌లు కుర్రకారులో కలకలం రేపుతున్నాయి. పానుపుపై బంతిపూల దండల మధ్య రాగిణి రసరమ్యంగా మెరిసిపోతోంది. ఒక కొత్త సంవత్సరం, ఒక కొత్త అధ్యాయం - దానిని ఆశ - దృఢ సంకల్పంతో స్వీకరించండి! ప్రతి సూర్యోదయం ఒక కొత్త అవకాశాన్ని తెస్తుంది - దీనిని అద్భుత ప్రారంభంగా చేసుకోండి!

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!



మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం.. అంత ఖర్చు పెట్టి సినిమా చూసినా నిరాశపరచడం లాంటి కారణాల వల్ల థియేటర్ లో సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపట్లేదు. అందుకే ఓటీటీలకు ఎక్కువ డిమాండ్ పెరిగింది.భాషతో సంబంధం లేకుండా ఓటీటీ లో వెరైటీ కంటెంట్ ఉంటే చాలు ప్రేక్షకులు విరగబడి చూసేస్తున్నారు. వెండితెర మీద అద్భుతాలు చేయాలని అనుకున్న ఔత్సాహిక కళాకారులకు కూడా ఈ ఓటీటీల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి. అందుకే ఈమధ్య ఓటీటీల్లో మంచి మంచి కంటెంట్ సినిమాలు వస్తున్నాయి. తెలుగులోనే కాదు ఇతర భాషల సినిమాలు వెబ్ సీరీస్ లు కూడా మన ప్రేక్షకులు చూస్తున్నారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com